

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శనివారం | 02 | మే | 2026 | పేజీలు: 08


## సంపదకు మూలం..శ్రమ

మంత్రి కొండా సురేఖ

2





# మధు మృతి.. షాకింగ్ న్యూస్

**మధు మృతితో దిగ్భ్రాంతికి గురయ్యా**

**కుటుంబ సభ్యులకు పరామర్శ**

**కుటుంబానికి అండగా ఉంటాం**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** ఇటీవల గుండెపోటుతో మరణించిన తన పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎం.మధుసూధన్ మరణం బాధాకరమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా, మిర్యాలగూడ లోని ఉపముఖ్యమంత్రి పిఆర్ఓ దివంగత మధుసూదన్ గృహాన్ని సందర్శించి మధుసూదన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మధు మరణం తనకు షాకింగ్ న్యూస్ అని, మధుసూదన్ మరణ వార్త ..మిగతా 2లో







## నకిలీ విత్తనాలపై కొరడా

నకిలీ విత్తనాల నివారణకు

కట్టుదిట్టమైన చర్యలు

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల, అక్షిత న్యూస్ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమానికి సంబంధించి మే రెండవ తేదీన నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం గూగుల్ సమావేశంలో జిల్లాలోని అధికార యంత్రాంగంతో కలెక్టర్ మాట్లాడారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే ..మిగతా 2లో



## యువతకు ఉపాధి కల్పన

యువత భవితకు వినూత్న కార్యాచరణ

విద్యా పటిష్టత,యువతకు ఉద్యోగావకాశాల కల్పన

శిల్పారామంలో మెగా జాబ్ మేళా

రాష్ట్ర పశు సంవర్ధక,పాడి అభివృద్ధి,మత్స్య,క్రీడలు,యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీ హరి

సుమారు 6000 మంది యువతీ, యువకులు హాజరు

2

రాష్ట్రం, జిల్లా నుండి 105 కంపెనీలు స్టాల్‌లు ఏర్పాటు

3500 ఉద్యోగ అవకాశాలు





## గృహప్రవేశాలకు సర్వం సిద్ధం

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

కలెక్టర్ చంద్ర శేఖర్

2



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY
శనివారం |02| మే | 2026

## మధు మృతి.. షాకింగ్ న్యూస్

**మొదటి పేజీ తరువాయి...**

విన్న వెంటనే తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ,చిన్న వయసులో మధుసూదన్ చనిపోవడం బాధాకరమని, భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు ప్రఘాఢ సానుభూతి తెలిపారు. మధుసూదన్ కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి తెలిపారు. కీర్తిశేషులు మధుసూదన్ భార్య జ్యోతి, కుమారుడు వెంకట్ సూరజ్ లను ఆయన ఓదార్చారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, తదితరులు ఉప ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.

## నకిలీ విత్తనాలపై కొరడా

**మొదటి పేజీ తరువాయి...**

కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, పౌరులు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు. గృహ జ్యోతి, మహాలక్ష్మి, రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల వివరాలను ఈ సమావేశంలో తెలియజేయాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలలలో అల్పాహారం, ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజనం, ఇందిరమ్మ జీవిత బీమా, తదితర కొత్త పథకాల గురించి కూడా తెలియజేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటి వరకు 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల స్థాయి సమావేశాలు, వివిధ శాఖల వారోత్సవాల కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలతో ఛాయాచిత్ర ప్రదర్శన, ముఖ్యమైన శాఖల స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నియోజకవర్గస్థాయి కార్యక్రమాల్ని విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.

ఈనెల 4వ తేదీ నుంచి నిర్వహించే రైతు వారము కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలని, అన్ని రైతు వేదికలలో రైతులకు పంటల మార్పిడి, నానో యూరియా వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమాలను వ్యవసాయ, హార్టికల్చర్, పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖల అధికారులు పాల్గొనాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, డిఎస్పి మొగిలయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంపదకు మూలం..శ్రమ

**మంత్రి కొండా సురేఖ**

**వరంగల్, అక్షిత బ్యూరో:** సంపదకు మూలం.. శ్రమయేయని శ్రమను అందరు గౌరవించాలని మంత్రి కొండా సురేఖ అన్నారు వరంగల్ కూరగాయల మార్కెట్ అమాలి యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన 140వ మేడే వేడుకల్లో ముఖ్యఅతిథిగా మంత్రి జెండాను ఆవిష్కరిచారు.కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యూనియన్ గౌరవ అధ్యక్షులు బోగి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కార్మికులను ఉద్దేశించి మంత్రి సురేఖ మాట్లాడుతూ సమాజంలో సంపదకు మూలమే శ్రమని శ్రమ లేనిది సంపద లేదని కావున సమాజాభివృద్ధిలో కార్మికుల శ్రమ ఎంతో కీలకమైందని కార్మికుల శ్రమను గుర్తించాలని కొనియాడారు.

ఈ సందర్భంగా కూరగాయల మార్కెట్ హామాలి కార్మికులకు విశ్రాంతిభవనము రెగ్యులర్గా డాక్టర్ చెక్ అప్ గ్రేన్ మార్కెట్ నుంచి రోజు డాక్టర్లు వచ్చే విధంగా అలాగే ఇప్పటివరకు ప్రతినెలా ఇచ్చే 25 వేల తో పాటు అదనంగా ఇంకో 25 వేలు కలిపి మొత్తం 50 వేల రూపాయలు ప్రతినెల మందులకు మంజూరు చేస్తామని అందుకు అనుగుణంగా జిల్లా కలెక్టర్కు మార్కెట్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమ, మార్కెట్ సెక్రటరీ, కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్,కార్పొరేటర్లు చింతాకుల అనిల్ సోమిశెట్టి ప్రవీణ్ పల్లం పద్మ రవి, ముసక మల్ల అరుణ సుధాకర్, భోగి సువర్ణ సురేష్, సంఘర్బోయిన చందర్, వీరన్న, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి కల్పన

**యువత భవితకు వినూత్న కార్యాచరణ**

**విద్యా పటిష్టత,యువతకు ఉద్యోగావకాశాల కల్పన**

**శిల్పారామంలో మెగా జాబ్ మేళా**

**రాష్ట్ర పశు సంవర్ధక,పాడి అభివృద్ధి,మత్స్య,క్రీడలు,యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీ హరి**

**సుమారు 6000 మంది యువతీ, యువకులు హాజరు**

**రాష్ట్రం, జిల్లా నుండి 105 కంపెనీలు స్టాల్ లు ఏర్పాటు 3500 ఉద్యోగ అవకాశాలు**



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి సారథ్యంలో విద్యా రంగంను బలోపేతం చేస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అహర్నిశలు చిత్తశుద్ధితో కృషి చేస్తుందని

రాష్ట్ర పశు సంవర్ధక,పాడి అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన శాఖా మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శిల్పారామంలో నిర్వహించిన లిమెగా జాబ్ మేళాను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం యువత సంక్షేమం వారి భవిష్యత్తు కోసం వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. . గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాల కోసం మెస్, కాస్మెటిక్ ఛార్జీలను పెంచి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు వివరించారు.

గత పదేళ్లుగా నిలిచిపోయిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను పునఃప్రారంభించి సుమారు 25 వేల మందికి ప్రయోజనం కల్పించామని, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యువతకు ప్రభుత్వ ఉద్యోగాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగంలో కూడా విస్తృత అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలో 1.30 కోట్ల మంది యువత ఉద్యోగాల కోసం నమోదు చేసుకున్నారని, వారికి అవకాశాలు కల్పించేందుకు 2,200 ప్రైవేట్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. సెట్విన్, టాస్క్ నైపుణ్య శిక్షణలు అందిస్తూ, యువతను ఉద్యోగయోగ్యులుగా తీర్చిదిద్దుతున్నామని మంత్రి పేర్కొన్నారు.

**ఉద్యోగార్థుల భవిష్యత్తుకు నైపుణ్యాలే కీలకం**

**యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

డిగ్రీ సర్టిఫికెట్లు మాత్రమే కాకుండా ప్రొఫెషనల్ స్కిల్స్ కూడా అవసరమని యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. టెక్నాలజీ పరిజ్ఞానం, ప్రాక్టికల్ అనుభవం ఉద్యోగ సాధనలో కీలకమని తెలిపారు. మహిళల కోసం ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపట్టామని, కంప్యూటర్, కోడింగ్, ఫ్యాషన్ డిజైన్, బ్యూటీషియన్ కోర్సులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఏ టి సి సెంటర్ల ద్వారా ఆధునిక శిక్షణ, సెట్విన్ ,టాస్క్ ద్వారా కంప్యూటర్ శిక్షణ వంటి చర్యలతో యువతకు విస్తృత అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. "భారత్ ఫ్యూచర్ సిటీ" ప్రాజెక్ట్ ద్వారా భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు.

**యువతకు భారీ అవకాశాలు**

**ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**

దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, 99 రోజుల కార్యాచరణలో భాగంగా పది థీమ్ లను నిర్ణయించి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

యూత్ సర్వీసెస్ థీమ్ కింద ఈ జాబ్ మేళా నిర్వహించడం గొప్ప నిర్ణయమన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 70 వేల ఉద్యోగాలు కల్పించామని, ఈ మేళాలో సుమారు 100 కంపెనీలు పాల్గొని 3,500 ఉద్యోగాలు అందుబాటులో ఉంచాయని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లాలలో మే 23న నియామక పత్రాలు అందజేస్తామని చెప్పారు.

జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తాలిమాట్లాడుతూ జిల్లాలో నిర్వహించిన ఈ మెగా జాబ్ మేళా పట్ల సంతోషం వ్యక్తం చేసిన కలెక్టర్, ఐటీ శాఖ, సహకారంతో హైదరాబాద్‌తో పాటు స్థానికంగా ప్రముఖ కంపెనీలు పాల్గొనడం విశేషమన్నారు. సుమారు 6,000 మంది యువత పాల్గొనడం ఆనందకరమని తెలిపారు. 8వ తరగతి నుండి పీజీ వరకు చదివిన వారికి ఉద్యోగ అవకాశాలు లభించేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఎంపికైన వారికి రూ. 20,000 నుండి రూ. 14 లక్షల వరకు వేతనాలు లభించే అవకాశముందని తెలిపారు.

**మంత్రి ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ**

ఈ సందర్భంగా ఇంటర్వ్యూల్లో ఎంపికైన అభ్యర్థులకు మంత్రి వాకిటి శ్రీహరి నియామక పత్రాలు అందజేశారు. దేవరకద్రకు చెందిన గాయత్రికి రూ. 2.1 లక్షల ప్యాకేజీతో, జడ్చర్లకు చెందిన చంద్రకాంత్‌కు రూ. 2.5 లక్షల ప్యాకేజీతో, నారాయణపేటకు చెందిన విష్ణుమూర్తికి ఉద్యోగ నియామక పత్రాలు అందించారు.

ఈ కార్యక్రమంలో యంఎల్ సి, శాసన మండలి చీఫ్ విప్, పట్నం మహేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ చైర్మన్ శివ సేనా రెడ్డి, ఏ.సోని బాల దేవి,టాస్క్ సి ఈ. ఓ నితిన్ కుమార్ రెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జెఎల్ బి హరిప్రియ,

మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెదుల్ల కోత్వాల్, నగర డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, పరిశ్రమల శాఖ జి ఎం. యాదయ్య,జిల్లా క్రీడలు యువజన అధికారి రాజశేఖర్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

లిజాబ్ మేళా విజయవంతంలి

జాబ్ మేళాలో ఉమ్మడి జిల్లా నుండి పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశాల మేరకు అధికారులు జాబ్ మేళా నిర్వహించే శిల్పారామం లో అన్ని ఏర్పాట్లు చేశారు. 30 రిజిస్ట్రేషన్ డెస్క్ లు,105 కంపెనీల స్టాల్ లు ఏర్పాటు, ప్రాంగణంలో క్యూఆర్ కోడ్ ఫ్లెక్సీ లు,త్రాగు నీరు,విజయ డైరీ ద్వారా మజ్జిగ పాకెట్ లు పంపిణీ చేశారు.

# గృహప్రవేశాలకు సర్వం సిద్ధం

**పెండింగ్ పనులు పూర్తి చేయాలి**

**కలెక్టర్ చంద్ర శేఖర్**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ సమీపంలోని తుంగపాడు వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం అయన స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో తుంగపాడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ ప్రారంభోత్సవంపై సమావేశం నిర్వహించారు.

గతంలో తుంగపాడు వద్ద చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తయిన దృష్ట్యా ప్రభుత్వ ఆదేశాల మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. మిగిలిపోయిన చిన్న చిన్న మరమ్మతులు, ఇతర పనులను పూర్తి చేసి లబ్ధిదారుల ద్వారా గృహప్రవేశాలు చేయించేందుకు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఆయా శాఖలకు సంబంధించిన పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని చెప్పారు. ముఖ్యంగా తాగునీరు, ఎలక్ట్రిసిటీ కనెక్షన్ వంటివి వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. తాగునీటికై బోర్ల ద్వారా సంపులు ఏర్పాటు చేయగా, మున్సిపాలిటీ నుండి సంపులలో నీరు నింపి నిరంతరం సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ,మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అంతర్గత సిసి రహదారులు, అప్రోచ్ రోడ్డు వేయాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో ప్రారంభం నుండి చివరి వరకు చెత్తను తొలగించి మొక్కలు నాటి గ్రీనరీ పెంచాలన్నారు. మొత్తం 10 బ్లాకులలో ఎలక్ట్రికల్ వైరింగ్ శుక్రవారం పూర్తి చేయాలని, పనులు పూర్తయిన ఇళ్లకు తాళాలు వేసి తాళాలు కస్టడీలో ఉంచుకోవాలని ఆదేశించారు.

మిర్యాలగూడ ఇన్చార్జి సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, ఇతర అధికారులు, ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక




# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ అక్షత బ్యూరో :** కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని లిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాలి అన్నారు. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో లి99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలోలి భాగంగా కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో లిమేడే వేడుకలు – 2026లి ను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి లిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాలి ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి






ప్రజ్వలన గావించి ఆరంభించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్లి మాట్లాడుతూ.. ముందుగా అందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సంక్షేమమే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. కర్మాగారాల్లో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్మిక సంఘాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

కార్మికులకు సరైన సబ్సిడీలు, బీమా సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

కార్మికుల హక్కుల పరిరక్షణలో కార్మిక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అన్ని సంఘాలు కలిసికట్టుగా పనిచేస్తే సమస్యలకు సమగ్ర పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు.

అలాగే ప్రతి కార్మికుడికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

అంతకుముందు కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికుల సంక్షేమం, కర్మాగారాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్మిక సంఘాల పాత్రపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించారు. అనంతరం కార్మికుల సాధనాలు, కార్యక్రమాల నివేదిక పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఓ కుమారస్వామి, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహ రావు, ఏబీసీడీఓ రవీందర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# కిష్టారం ఓసిలో ఘనంగా 141వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి మండలం కిష్టారం ఓసి లో కార్మికులు 141 వ మే డే దినోత్సవం ఘనంగా జరుపుకునిమితాయిలు పంచుకొని కార్మికులుశుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కష్టజీవులందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు. 8 గంటల పని కోసం ప్రాణాలు అర్పించిన చికాగో అమరవీరులను స్మరించుకుంటూ కిష్టారం ఓసి లో ఏఐటియుసి సెక్రెటరీ కిషోర్ఆధ్వర్యంలో కార్మికులు ఎర్రజెండాని ఎగరవేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కిషోర్ మాట్లాడుతూ మేం డే కార్మికుల హక్కుల పండుగ ఈరోజు అని,శ్రమకు గౌరవం ఇచ్చే రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసి అఫ్రోజ్ ,టీ బి జి కే అశోక్, ఏఐటీయూసీ అసిస్టెంట్ సెక్రెటరీ భరణి,హెచ్ ఎం ఎస్ మోయిన్,మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ నాగేశ్వరావు,జనరల్ షిఫ్ట్ ఇంచార్జ్ అల్లి




శ్రీనివాస్,క్యాంటీన్ ఇంచార్జ్ అజ్మత్, ఈ పీ ఆపరేటర్ ఇంచార్జ్ యాదయ్య,అసిస్టెంట్ మేనేజర్ ఫజల్ రెహమాన్, అండర్ మేనేజర్ విక్రమ్,ఐ ఎన్ టి యు సి .డి ఎల్ ఆర్ ఔట్సోర్సింగ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ కే బాజీ ,సింగరేణి కార్మికులు మరియు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో

# పేదింటి సొంతింటి కల సాకారం అయింది..

**జగిత్యాల అక్షితబ్యూరో:** జగిత్యాల రూరల్ మండలం గొల్లపల్లే గ్రామ ఉపసర్పంచ్ ఏక్కల్ దేవి తిరుపతి గంగరాజు దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపి, కానుకగా చీర ను అందజేశారు, తరువాత జాబితాపూర్ గ్రామానికి చెందిన లక్కం జల విజయ్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి, శుభాకాంక్షలు తెలిపి,కానుకగా చీర ను అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.



ఈ కార్యక్రమంలో ఐజజ అధ్యక్షులు గాజంగి నందయ్య, సర్పంచ్ ప్రకాష్, మాజీ చావీజ చైర్మన్ లు కొలుగురి దామోదర్ రావు, నక్కల రాధా రవీందర్ రెడ్డి, మాజీ పాక్స్ చైర్మన్ సదాశివరావు, ఉప సర్పంచ్ మల్లేశం, మాజీ సర్పంచ్ బాలముకుందం, మల్లారెడ్డి, అంకం సతీష్, మాజీ ఎంపిటీసి శంకర్, రవీందర్ రావు, శాంతపురావు, విజయ్, కొమురయ్య, ఎంపివో రవిబాబు, ఉప సర్పంచ్ సత్తిరెడ్డి, వార్డు సభ్యులు రాజకుమార్, కందుల లాస్య శేఖర్ గౌడ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా మేడే ఉత్సవాలు



**స్టేషన్ ఘనపూర్ అక్షిత న్యూస్:** జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాల్టీ పరిధిలో భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా మున్సిపాల్టీ పరిధిలోని ఘనపూర్ చాగల్లు శివునిపల్లి గ్రామాలలో పార్టీ పతాకాన్ని ఎగురవేశారు అనంతరం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎండీ యునుస్, మండల కార్యదర్శి సముద్రాల రాజు మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక, శ్రామికుల హక్కుల దినం కార్మికుల నెత్తుటి రక్తంతో సాధించినటువంటి రోజు మేడే. రోజు 16 గంటలు పనిచేస్తున్నటువంటి నాటి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి ఎనిమిది గంటల పని కల్పించినటువంటి గొప్ప రోజు మేడే ఈ పవిత్రమైన మే డే సందర్భంగా శ్రామిక కార్మిక కర్షక వర్గాలు మరింతగా పోరాడి మరిన్నిహక్కుల సాధించాలి.. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులకు ఎనిమిది గంటల పని కోసం జరిగిన హే మార్కెట్ ఘటన పోలీస్ కార్పులకు దారితీసింది దీని పునాదిగా శ్రమ దోపిడీ వ్యతిరేకంగా కార్మికులు చేసిన త్యాగానికి ఇది ప్రతీక నాడు పరిశ్రమలలో కార్మికుల రోజుకు 16 నుంచి 18 గంటలు పని చేసేవారు దీని వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని కోసం 8 గంటల విశ్రాంతి కోసం జరిగిన పోరాటమే ఈ మేడే. మేడే రోజున చికాగో నగరంలో నాటి పోలీస్ కాల్పులలో ప్రాణాలు కోల్పోయిన కార్మిక అమరవీరుల త్యాగం వల్లనే ఈ రోజు ప్రపంచ కార్మికులకు ఎనిమిది గంటల పని దినం అనేది సాధించడం జరిగింది. 1889 పారిస్ లో జరిగిన అంతర్జాతీయ కార్మిక సమావేశంలో 1886 చికాగో సమ్మెను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా మేడే రోజు అమరులైనటువంటి కార్మికుల అమరత్వానికి గుర్తుగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి కార్మికులందరికీ ఏటా మే 1న కార్మిక దినోత్సవం జరుపుకోవాలని 1889లో ప్యారిస్ లోని ఈ సమావేశంలో నిర్ణయించడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం మే 1న ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి శ్రామిక కార్మిక వర్గం వైభవంగా ఘనంగా జెండాలుఎగిరేసిజరుపుకుంటారు ఈ కార్యక్రమం లో సిపిఐ మండల సహాయ కార్యదర్శి జీడీ ఆశీర్వాదం,ఎండీ రహ్మతుల్లాహ్, తోట రమేష్ బూర్ల యాదగిరి, మహంకాళి నాగరాజు, పొన్న సాయిలు, హమాలీ యూనియన్ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ ప్రస్తుత వార్డు మెంబర్ బళ్ళారి బోజయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామం లో మాజీ సర్పంచ్ రవీందర్ మనం మన బాధ్యత ఆధ్వర్యంలో మృతుడు మాజీ సర్పంచ్ ప్రస్తుత వార్డు మెంబర్ బళ్ళారి బోజయ్య కుటుంబానికి 25 కేజీల బియ్యం 5000 రూపాయలు 8వార్డు సభ్యులు నెల్లికుదురు నరేష్ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారి కుటుంబానికి అన్ని విధాలుగా మనో ధైర్యాన్ని ఇచ్చి పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమం లో యాదగిరి సలేశ్వరం ఆవుల మల్లయ్య నిరంజన్ మొల్ల బాలయ్య శ్రీను రాజు గౌడ్ కిరణ్ శేఖర్ ప్రసాద్ కాలమ్మ తదితరులు పలుగొనడం జరిగింది.

## మేప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల అక్షితబ్యూరో:** జగిత్యాల పట్టణ 19వ వార్డు శంకులపల్లి లో మేప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమైండ్ల వాణి శ్రీనివాస్, కౌన్సిలర్ లు ఏనుగుల లావణ్య రాజు, కూతురు శేఖర్, మాజీ ఎయంసి చైర్మన్ లు కొలుగురి దామోదర్ రావు, నక్కల రాధా రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు తోట మల్లికార్జున్, కూసరి అనిల్, సీనియర్ నాయకులు మరియు మెప్మ ఏవో శ్రీనివాస్, టియంసి రజిత,లావణ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఎంపిడిఓ మృతికి సంతాపం



**జగిత్యాల అక్షితబ్యూరో:** జగిత్యాల పట్టణం విద్యానగర్ కు చెందిన కాసుగంటి ప్రభాకర్ రావు (83) గురువారం ఉదయం హఠాత్తుగా గుండెపోటుకు గురై మరణించారు. పెగడపల్లి మండలం ఎల్లాపూర్ కు చెందిన ఆయన జగిత్యాల లో స్థిరపడ్డారు. ప్రభాకర్ రావు కుమారుడు రమణారావు గతంలో సారంగాపూర్ మండలం లచ్చక్కపేట సర్పంచ్ గా వ్యవహరించారు. మరో కుమారుడు కిరణ్ అమెరికా లో స్థిరపడ్డారు. ప్రభాకర్ రావు మృతికి పలువురు రాజకీయ నేతలు, పుర ప్రముఖులు, బంధు మిత్రులు సంతాపం తెలిపారు

## ఉచిత వేసవి హాకీ శిక్షణా శిబిరం ప్రారంభం



**చిట్యాల అక్షిత న్యూస్ :** ఉరుమడ్ల గ్రామంలో శుక్రవారం నల్గొండ జిల్లా యువజన మరియు క్రీడా శాఖ వేసవి శిక్షణ శిబిరం శిక్షకుడు గంగాపురం రాము ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి ఉచిత హాకీ శిక్షణ శిబిరాన్ని ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ సాగర్ల భాను శ్రీ బిక్షం, మరియు సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ వాడపల్లి రవీందర్ హాజరై శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యం కలిగిస్తాయని తప్పకుండా ఆటలు ఆడడం వల్ల శరీర ఆరోగ్యం, నియంత్రిస్తుందని తెలిపారు క్రీడలు ఆడడం వల్ల శరీరంలో క్యాలరీల శక్తి వినియోగించుకోవడంతో ఎటువంటి అనారోగ్యం పాలు కాకుండా ఉంటారని పేర్కొన్నారు. క్రీడల వల్ల శరీరంలో ఏర్పడిన ఒత్తిడిని తగ్గిస్తాయని ఏకాగ్రత , జ్ఞాన శక్తి మెరుగుపడతాయని తెలిపారు క్రీడల వల్ల నిరంతరం లక్ష్యం వైపు పైనుంచి పట్టుదల ప్రతి ఒక్క విద్యార్థులు పెరుగుతుందని అన్నారు. అనంతరం క్రీడాకారులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పొలగోని స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులు పల్లపు బుద్ధుడు, గ్రామ సెక్రెటరీ ఉపేందర్, చిట్యాల మండలం సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్, వార్డు సభ్యులు జనపాల శ్రీను, మందుగుల పార్వతమ్మ, మెడబోయిన స్వాతి శ్రీనివాస్, కురుపాటి లింగయ్య, మర్రి రమేష్, బోయ స్వామి, ఉయ్యాల మల్లేష్, జాంగిర్, వ్యాయామ ఉపాధ్యాయులు కొండా పరమేష్, ఎలుగు చంద్రశేఖర్, సాగర్ల లింగస్వామి, సీనియర్ క్రీడాకారులు రాచమల్ల శ్రీను, హరి ప్రసాద్, బొడ్డు శ్రీను , విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా వేసవి శిక్షణ శిబిరాలు..

**ఓ సిటీ స్టేడియంలో పండుగ వాతావరణం**

**చిన్నారి క్రీడాకారులతో ఆటల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ**

**చిన్నారి క్రీడాకారులతో ఆహ్లాదంగా గడిపిన మంత్రి కొండా సురేఖ , జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**కాశీబుగ్గ , అక్షిత న్యూస్ :** వరంగల్ నగరంలోని ఓ సిటీ స్టేడియం వేదికగా మే 1, 2026న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. వరంగల్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని తలపించింది. చిన్నారి క్రీడాకారుల సందడి, వారి ఉత్సాహం, క్రీడాస్ఫూర్తి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సభాధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. చిన్నారి క్రీడాకారులు చప్పట్లతో, హర్షధ్వానాలతో ఆమెకు ఘన స్వాగతం పలకడం కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చింది. మంత్రి కూడా పిల్లలతో మమేకమై, వారితో ఆప్యాయంగా



గడిపారు.

మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, చిన్న వయసులోనే క్రీడలను అభ్యసించడం వల్ల పిల్లల మేధాశక్తి, ఆలోచనా సామర్థ్యం, శారీరక దృఢత్వం పెరుగుతాయని వివరించారు. క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, సహనం, నాయకత్వ లక్షణాలు పెంపొందించే సాధనమని తెలిపారు. "మొక్కై వంగంది మానై వంగునా" అనే సామెతను ప్రస్తావిస్తూ, చిన్నప్పటి అలవాట్లు జీవితాంతం ప్రభావం చూపుతాయని చెప్పారు. చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకుంటే, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించగలమని ఆమె అభిప్రాయపడ్డారు.

క్రీడలు చెడు అలవాట్లకు దూరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని, అందుకే తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా ఒక క్రీడను ఎంపిక చేసి, వారికి ప్రోత్సాహం అందించాలని సూచించారు. విద్యతో పాటు క్రీడలను సమన్వయంగా కొనసాగిస్తేనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. తన కుటుంబ అనుభవాన్ని ఉదాహరణగా చెబుతూ, తమ మనవడు చిన్న వయసులోనే చెస్‌లో శిక్షణ పొంది గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించాడని గుర్తుచేశారు.

తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులకు విద్యా, ఉద్యోగ రంగాల్లో 2 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా వారికి ప్రోత్సాహం అందిస్తున్నదని తెలిపారు. ఈ అవకాశాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని, భవిష్యత్తులో వరంగల్ జిల్లాలో మరిన్ని క్రీడా మైదానాలు, క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు.

అనంతరం మంత్రి జూడో క్రీడను ప్రారంభించగా, చిన్నారి క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. వారిని దగ్గరికి తీసుకుని అభినందిస్తూ, ఫోటోలు దిగడం ద్వారా వారికి ప్రోత్సాహం ఇచ్చారు. అదే విధంగా బాక్సింగ్, ఫెన్సింగ్, క్రికెట్, నెట్‌బాల్ తదితర క్రీడలను కూడా ప్రారంభించి నిర్వాహకులను అభినందించారు.

ఈ వేసవి శిక్షణ శిబిరాలు నెల రోజులపాటు కొనసాగనున్నాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా వివిధ శాఖల ఉన్నతాధికారులు, వరంగల్ జిల్లా క్రీడాపాధిక సంస్థ అధికారి అనిల్, వరంగల్ ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కైలాష్ యాదవ్, సభ్యులు దుపాకి సంతోష్ కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ జాయింట్ సెక్రెటరీ కొడారి రవి , గోపాల నవీన్ రాజ్ , రాంపెల్లి శ్రీనివాసాచారి , కోచ్ లు కుమారస్వామి, లింగమూర్తి, సుమన్, శ్రీకాంత్, నాగరాజు, సుధాకర్, రాజు, సురేష్, సంపత్ కార్యాలయ సిబ్బంది మౌనిక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ఘనంగా హిందూ సమ్మేళనం



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ పట్టణం ఆదర్శ్ నగర్ బస్తి హనుమాన్ హిందూ సమ్మేళన సమితి ఆద్వర్యంలో నిర్వహించినహిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. హిందూ సమ్మేళనం కార్య నిర్వహణ సమితి అధ్యక్షులు మెతుకు కనుకయ్య ప్రధాన కార్యదర్శి కస్తూరి సుధాకర్ ,మహిళవక్త భోయిని జయప్రద మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని, సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవడానికి హిందువులంతా కృషి చేయాలన్నారు. హిందూ సమాజం ఐక్యతతో ముందు కొనసాగాలన్నారు. భారతీయ సంస్కృతి లో మహిళ శక్తి కి ఎంతో ప్రాధాన్యత ఉందని , మహిళ గొప్పతనం గురించి మాటల్లో వర్ణించలేమన్నారు. ప్రధాన వక్త ఆదరణీయ కొంపల రాజన్న హిందూ సమాజంపై జరుగుతున్న దాడిని, వాటిని ఎలా ఎదుర్కోవాలనే విషయాలపై , హిందూ ఐక్యత గురించి వివరించారు. ప్రధాన అర్చకులు విశ్వపతి శర్మ దేవాలయం గొప్పతనం గురించి హిందూ సంస్కృతి గురించి వివరించారు, అధ్యక్షుడు మెతుకు కనుకయ్య మాట్లాడుతూ హిందూ సమాజ సంఘటిత శక్తి కోసమే మనం హిందూ సమ్మేళనాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. హిందువులు గుడికి వెళ్ళే ఆవశ్యకత ను తెలియజేస్తూ మాట్లాడారు. కార్యక్రమ అనంతరం మహిళలకు గాజులు, పసుపు కుంకుమ ను ఈ సందర్భంగా సమితి అందజేసింది.

## చౌటుప్పల్ డివిజన్‌లో 1104 యూనియన్ మేడే వేడుకలు



**చౌటుప్పల్ అక్షిత ప్రతినిధి:** తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ డివిజన్ పరిధిలో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జెండాను ఆవిష్కరించి కార్మికుల ఐక్యతను చాటారు. డివిజన్ అధ్యక్షుడు అల్లే రమేష్, కార్యదర్శి గంగుల సోమేశ్వర రెడ్డి, జిల్లా అదనపు కార్యదర్శి తిరుమలయ్య, సీనియర్ నాయకులు షకీల్, సుధాకర్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.డివిజన్ పరిధిలోని రామన్నపేట, వలిగొండ, నారాయణపురం, పోచంపల్లి, చౌటుప్పల్ ప్రాంతాల్లో వేర్వేరు సెక్షన్లలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో స్థానిక యూనియన్ నాయకులు జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి గంగుల సోమేశ్వర రెడ్డి మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం 1104 యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణలో యూనియన్ ముందుంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో యూనియన్ నాయకులు, సభ్యులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్దే నాకున్న ఏకైక ఎజెండా

**కేసీఆర్ స్వంత బిడ్డ ఎందుకు పార్టీ విడిచి బయటకు వేళ్లిందో చెప్పుకోలేని దుస్థితిలో కల్వకుంట్ల కుటుంబం ఉందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియంశ్రీహరివిమర్శించారు.**





**స్టేషన్ ఘనపూర్ అక్షిత న్యూస్** జనగాం జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ మండలం మీదికొండ గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్స వానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని లబ్ధిదారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అలాగే గ్రామంలో 60లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపైన ఉండాలని, గ్రామస్తులు సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండే విధంగా దీవించాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలోఎమ్మెల్యే మాట్లాడుతూపోరాడి సాధికంచుకున్న తెలంగాణ ఒక్క కల్వకుంట్ల కుటుంబం అధికారం లోకి రావడానికి, అవినీతి అక్రమాలతో వేల కోట్ల ఆస్తులు కూడబెట్టుకోవడానికే ఉపయోగపడిందని ఆరోపించారు. కేసీఆర్ స్వంత బిడ్డే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు అవినీతి చేశారు, తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేశారని విమర్శలు చేస్తోందని అన్నారు. మీరు నిజంగా నీతి మంతులు, నిజాయితీపరులు అయితే కేసీఆర్ స్వంత బిడ్డ కవిత చేసే ఆరోపణలకు వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అసలు కవిత బిఆర్ఎస్ నుండి ఎందుకు బయటకు వెళ్లిందో చెప్పుకోలేని దుస్థితిలో కల్వకుంట్ల కుటుంబం ఉందని . కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఇష్టంవచ్చినట్లుగా పార్టీఫిరాయింపులను ప్రోత్సహించింది మీరే పార్టీ ఫిరాయింపులు మీరు నేర్పిన వ విద్యే కదా తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చుందుకు, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాని తెలిపారు.

నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయంటే అది కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేయడం వల్లేనని అన్నారు. ఎవరన్ని విమర్శలు చేసిన నాకున్న ఏకైక లక్ష్యం, ఎజెండా నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం, పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడం మాత్రమే అని తెలిపారు. గత 15ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి చిల్లర పనులు, చిల్లర చేష్టలతో, అవినీతి, అక్రమాలతో నియోజకవర్గ ప్రజలు సిగ్గు పడాల్సిన పరిస్థితి తెచ్చారని విమర్శించారు. ఏనాడూ అభివృద్ధిని పట్టించుకోలేదని తాగుడు, తినుడు తప్ప చేసింది ఏమి లేదని అన్నారు. 25ఏళ్ల కింద నేను వేసిన రోడ్డుకు మళ్ళీ నేనే మారమ్మత్తులు చేయాల్సి వస్తోందని తెలిపారు. నేను తప్పుడు పనులు చేయను, తలవంపులు తీసుకురానని అన్నారు. 32ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్క రూపాయి అవినీతి చేసినట్లు నిరూపించినా ఇక్కడే రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. గొడవలు విమర్శలతో జరిగేది ఏమి ఉండదని గ్రామాల అభివృద్ధికి అందరు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

మీదికొండ గ్రామంతో 32ఏళ్ల అనుబంధం ఉందని, ఏ ఎన్నికలు వచ్చినా నాకు మెజారిటీ ఇచ్చిన గ్రామం మీదికొండ అని గుర్తు చేసుకు న్నారు. మీదికొండ గ్రామంలో 35ఇందిరమ్మ ఇండ్లకు కోటి 75లక్షలు, ఎంపీ నిధుల ద్వారా యాదవ, పద్మశాలి కమ్యూనిటీ భవనాల నిర్మాణా నికి 20లక్షలు, 60లక్షల సిసి రోడ్లు మొత్తంగాఈ రెండు సంవత్సరాల కాలంలో 2కోట్ల 50లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. గోవర్ధనగిరి నుండి చిల్పూర్ వరకు 15కోట్లతో రోడ్డు మంజూరు అయిందని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయాని తెలిపారు. మీదికొండ గ్రామానికి గోదావరి జలాలు తీసుకువచ్చేందుకు గండి రామారం ద్వారా కాలువలకు మారమ్మత్తులు చేయడం ద్వారా నేడు ఎండా కాలంలో కూడా మీదికొండ ఉత్తరాయని చెరువు మత్తడి పోస్తుందని వెల్లడించారు. రెండవ విడత ఇందిరమ్మ ఇల్లాలో మీదికొండ గ్రామానికి అధిక ప్రాధాన్యత ఇస్తానని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. పేద ప్రజల స్వంత ఇంటి కళను కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే 6గ్యారెంటీల అమలులో భాగంగా అనేక కొత్త పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, సన్నాలకు బోనస్, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి చేరుతున్నాయని వెల్లడించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన 8లక్షల కోట్ల అప్పుకు ప్రతీ నెల 7వేల కోట్ల మిత్తిలు చెల్లిస్తూ కూడా పేద ప్రజల సంక్షేమ పథకాలను ఆపకుండా అమలు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే 2లక్షల కొత్త పెన్షన్లు మంజూరు చేయడంతో పాటు తెల్ల రేషన్ కార్డు ఉన్న కోటి 10లక్షల కుటుంబాలకు ఇందిరా కుటుంబ భీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా కుటుంబ పెద్ద చనిపోతే 15 రోజులలో 5లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంపత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పనిచేస్తున్న డిసిఆర్బి ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్‌కు డిఎస్పీగా పదోన్నతా

**పదోన్నతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్**





**జగిత్యాల అక్షితబ్యూరో:** జగిత్యాల జిల్లా పోలీస్ శాఖలో డిసిఆర్బి ఇన్ స్పెక్టర్ గా విధులు నిర్వహి స్తున్న శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డీఎస్పీగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయన ఈ రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాల యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన శ్రీనివాస్ ని జిల్లా ఎస్పీ అభినందించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియ జేశారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ ఎన్నో ఏళ్లుగా ప్రజా సంరక్షణ కోసం అవిశ్రాంతంగా చేస్తున్న కృషికి పదోన్నతి ఒక గొప్ప గుర్తింపు అన్నారు. పదోన్నతి అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక మైలురాయి వంటిదని ముఖ్యంగా పోలీస్ శాఖలో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించవలసి ఉంటుం దని ఎస్పీ అన్నారు.

## నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యమిద్దాం

**మేడే వేడుకల్లో టీ యు సి ఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్**




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** భారతదేశ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చిందని పని గంటల పెంపు, సమ్మె హక్కును కాలరాస్తూ అతి తక్కువ వేతనాలతో కార్మిక వర్గంతో పని చేయిస్తూ భారతదేశ కార్మిక వర్గాన్ని దోపిడీ చేయడానికి లేబర్ కోడ్స్ ద్వారా మార్పులు చేపట్టిందని దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ ) జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ కార్మికులకుపిలుపునిచ్చారు. శుక్రవారంకాకర్లపల్లి, రుద్రాక్షపల్లి,సత్తుపల్లి, సింగరేణి లో టీ యు సి ఐ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహించడంజరిగిందని ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ కార్మికుల పైన మరింత పని భారాన్ని పెంచుతూ ప్రశ్నించే హక్కును హక్కులకు నినదించే నిరసనలు తెలిపే హక్కును కాలరాస్తున్నదని అన్నారు. మోడి ప్రభుత్వం యుద్ధాన్ని సాకుగా చూపించి గ్యాస్, పెట్రోల్, నిత్యావసర సరుకుల ధరలను విపరీతంగా పెంచి కార్మిక వర్గంపై పెనుభారం మోపుతున్నదని భారతదేశం కూడా అమెరికా సామ్రాజ్యవాద కూయుక్తులకు లొంగుతూ ఈ దేశ కార్మిక వర్గాన్ని మరింత దోపిడీకి గురి చేసే వాణిజ్య ఒప్పం దాలను చేసుకొని కార్మిక వర్గానికి నష్టాలు తీసుకొస్తున్నది అని అన్నారు.మేడే స్ఫూర్తితో కార్మిక వర్గ ఐక్యతను చాటాలని పోరాట వారసత్వాన్ని ముందు తీసుకెళ్లాలని కార్మికుల జెండా ఎర్రజెండా ఔన్నత్యాన్ని చాటాలని నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని నినదించారు. పనికి తగిన ప్రతిఫలంకై పోరాడాలని శ్రమదోపిడీ కి వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ హమాలీ నాయకులు కృష్ణ,శ్రీనివాస రావు,వెంకటేశ్వరావు, వెంకన్న, సింగరేణి వర్కర్స్ రమేష్,రవి, వెంకట్, కృష్ణ, పి వెంకటేష్,మురళి తదితరులు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కుల సాధనకై ఉద్యమించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్**



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధన కోసం వ్యవస్థ పై ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ ఎండి ఫయాజ్ పిలుపునిచ్చారు శుక్రవారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన 141 వ మే డే ఉత్సవాలు నిర్వహిం చరు. ఎన్నో ఉద్యమాలు త్యాగాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను నేడు ప్రపంచీకరణ చేతుల్లో కీలుబొమ్మగా మారిన ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని వాటి రక్షణ కోసం జరిగే పోరాటంలో కార్మికులంతా ఎర్రజె ండా నీడలో ప్రభుత్వాలపై తెగించి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. 140 సంవత్సరాల క్రితం సాధించిన ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసే పన్నెండు గంటల పని విధానాన్ని తీసుకొచ్చే కుట్ర కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిం దని దానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని ఫయాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తుమ్మల శివుడు జిల్లా కౌన్సిల్ సభ్యులు జి కురుమయ్య కొల్లా పూర్ పట్టణ కార్యదర్శి ఎం డి యూసుఫ్ అమలీ యూనియన్ నాయకులు సత్యం గంగన్న సత్యనారాయణ చేపల శేఖర్, జి వెంకటస్వామి రామకృష్ణ, జూపూడి శంకర్ నారాయణ కల్వకో లు గ్రామ కార్యదర్శి సంఘం కృష్ణ బీరయ్య ఎండి బాబు ఎండి దస్తగిరి పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# రసాయన శాస్త్రంలో నగరపు లక్ష్మీకుమారికి పీహెచ్.డీ.



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని నగరపు లక్ష్మీకుమారి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'క్లోఫరాబైన్, డెసిటాబైన్, బెలినోస్టాట్, బోర్టెజోమిబ్ తయారీలో కీలక మధ్యస్థ పదార్థాలు, క్రియాశీల ఔషధ పదార్థాల (ఏపీఐ) సంశ్లేషణకు అధునాతన విధానాల'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిత్తలూరి సుధాకర్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ కుమారి చేసిన డాక్టరల్ పరిశోధన, కీలకమైన ఔషధ మధ్యస్థ పదార్థాలు, క్రియాశీల ఔషధ పదార్థాల (ఏపీఐల) సంశ్లేషణ కోసం వినూత్న, సమర్థవంతమైన వ్యూహాలను అందిస్తుందన్నారు. ఈ అధ్యయనం తేలికపాటి చర్య పరిస్థితులలో తక్కువ ఖర్చుతో కూడిన కారకాలను వినియోగించడం ద్వారా, పారిశ్రామిక వినియోగానికి అనువైన వేగవంతమైన, అధిక దిగుబడినిచ్చే, విస్తరించదగిన ప్రక్రియలను సూచిస్తోందని తెలిపారు. డాక్టర్ కుమారి పరిశోధన, క్యాన్సర్ నిరోధక మందుల అభివృద్ధికి గణనీయమైన అవకాశాలను అందించే ఆచరణాత్మక, పారిశ్రామిక-ఆధారిత సంశ్లేషణ పద్ధతులను పరిచయం చేస్తుందన్నారు. ప్రాణాలను కాపాడే ఈ చికిత్సా విధానాల తయారీలో ఎదురయ్యే కీలక సవాళ్లను పరిష్కరించడం ద్వారా, ఆమె పరిశోధన ఔషధ రసాయన శాస్త్రం, ఔషధ తయారీ రంగాలలో పురోగతికి గణనీయంగా దోహదపడుతుందని వెల్లడించారు. డాక్టర్ లక్ష్మీకుమారి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ కుమారి సాధించిన ఈ విజయం ఆమె అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తుందని, క్యాన్సర్ చికిత్సల భవిష్యత్తుకు ఒక విలువైన తోడ్పాటును అందిస్తుందన్నారు.

# సంగెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**వలిగొండ/ అక్షిత న్యూస్:** వలిగొండ మండలంలోని సంగెం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య భీమా నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం సేకరణకు పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని ఆయన తెలిపారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ, ఏపిఎం అంజయ్య, గ్రామ సర్పంచ్ తాడూరి లలిత లింగస్వామి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, కాసుల కృష్ణ, సుర్కంటి మురలీధర్ రెడ్డి, జక్కుల వెంకటేష్, బాతరాజు బాల నరసింహ, మంద నరసింహ, బద్దం సంజీవరెడ్డి, ఉండాడి వెంకటేశం వరికుప్పల మల్లేశం, సంఘ బంధం అధ్యక్షురాలు పగిళ్ల భార్గవి,పూసుకూరి రేణుక, పూసుకూరి లింగమ్మ, కొమురెల్లి శ్రీలత పాలెం దానమ్మ, శీలం పెంటయ్య , గంగపురం అన్నపూర్ణ, నీరజ జోగిపాటి సరిత తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందరికీ అందాలి

**మంత్రి కొండా సురేఖలి**

**వరంగల్‌లో బాలభరోసా నిర్వహణ**



**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 5వ థీమ్‌గా 'చైల్డ్ సేఫ్టీ అండ్ ప్రొటెక్షన్ -- డ్రగ్స్‌కు నో' అనే అంశంపై ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమాల శ్రేణిలో భాగంగా 0--5 సంవత్సరాల పిల్లలలో అభివృద్ధి లోపాలు ఉన్న పిల్లలను గుర్తించి వారికి తక్షణ వైద్య పరీక్షలు మరియు చికిత్స అందించేందుకు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, వైద్య, ఆరోగ్య శాఖల సమన్వయంతో 'బాల భరోసా' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని సూచించారు. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి వేడి వేడి పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. సరైన పోషణ ఉన్నప్పుడే పిల్లలు భవిష్యత్తులో శారీరక, మానసిక వైకల్యాలకు గురికాకుండా ఆరోగ్యంగా ఎదుగుతారని పేర్కొన్నారు. పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ పిల్లలందరికీ ముందుగానే హెల్త్ స్క్రీనింగ్ చేయించడం ద్వారా సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి నివారించవచ్చని తెలిపారు. అందువల్ల పిల్లలకు నిరంతరం ఆరోగ్య పరీక్షలు చేయించడం అత్యంత అవసరమని సూచించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, ఇతర జిల్లా అధికారులు అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, డి ,ఆర్,ఓ విజయలక్ష్మి, డబ్ల్యుఓ రాజమణి, డీ,ఎం,హెచ్,ఓ సాంబశివరావు, డి,వై,ఎస్,ఓ,అనిల్,డీసీపీవో ఉమా ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కార్మికుల రక్తంతో రాసుకున్న చరిత్రే నేటి మేడే

**చికాగో పోరాటం నుంచి ప్రపంచ కార్మిక ఉద్యమానికి దిశా నిర్దేశం**

**ఎనిమిది గంటల పని హక్కు నేడు మళ్ళీ ప్రమాదంలోకి**

**గ్లోబలైజేషన్ ప్రభావంతో కార్మిక వర్గంపై పెరుగుతున్న సంక్షోభం**

**సంఘటిత పోరాటమే దోపిడి వ్యవస్థకు ప్రత్యామ్నాయం**

**అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బొడ్డు శంకర్**



**నాగారం అక్షిత న్యూస్ :** ప్రపంచ కార్మికుల ఐక్యత, హక్కుల సాధనకు ప్రతీకగా నిలిచిన మే 01 "మేడే" సందర్భంగా నాగారం మండల కేంద్రంలో విస్తృతస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. మండల కేంద్రంలోని అమరుడు కామ్రేడ్ యానాల వీరారెడ్డి స్తూపం వద్ద మండల పరిధిలోని డి. కొత్తపల్లి గ్రామంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండా ఆవిష్కరణలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బొడ్డు శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై, మేడే చరిత్ర, ప్రస్తుత పరిస్థితులు, కార్మిక వర్గ భవిష్యత్తు పోరాట దిశపై విశ్లేషత్మకంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే అనేది కేవలం ఒక వేడుక కాదు, అది ప్రపంచ శ్రామిక వర్గం రక్తంతో రాసుకున్న చరిత్ర అని కొనియాడారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం సాగిన మహోన్నత పోరాటం ప్రపంచ కార్మిక ఉద్యమానికి దిశా నిర్దేశం చేసిందని అన్నారు. ఆ పోరాటంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు కాపలాదారులైన పోలీసులు అమాయక కార్మికులపై జరిగిన కాల్పుల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ఆ అమరుల గుండెల్లో నుంచి చిందిన రక్తమే ఈ ఎర్ర జెండాకు ఎరుపుకు మెరుపు రంగు ఇచ్చిందని తెలిపారు. అందుకే ఈ జెండా కేవలం ఒక గుడ్డ ముక్క కాదు, అది త్యాగం, పోరాటం, సమానత్వం, న్యాయం అనే విలువల ప్రతీక అని స్పష్టం చేశారు. నేటి గ్లోబలైజేషన్, లిబరలైజేషన్, ప్రైవేటీకరణ విధానాల నేపథ్యంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సంక్షోభం మరింత తీవ్రతరం అయిందని తెలిపారు. ఒకప్పుడు కార్మికుల పోరాటాల ఫలితంగా సాధించిన 8 గంటల పని హక్కు నేడు పరోక్షంగా దెబ్బతింటుందని అన్నారు. కాంట్రాక్ట్ వ్యవస్థ, గిగ్ ఎకానమీ, అసంఘటిత రంగం పెరుగుదల వల్ల కార్మికులకు ఉద్యోగ భద్రత, సామాజిక భద్రతలు లేకుండా పోతున్నాయని తెలిపారు. కనీస వేతనాలు కూడా సక్రమంగా అమలు కావడం లేదని, కార్మిక చట్టాలను సడలిస్తూ ప్రభుత్వం పెద్ద కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. గ్రామీణ పరిస్థితులపై దృష్టి సారిస్తూ రైతు కూలీల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని, వ్యవసాయంలో యాంత్రికరణ పెరుగుతున్న కొద్ది కూలీలకు కూడా పని దొరకడం కష్టమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. కొత్తపల్లి గ్రామ సర్పంచ్ దోమలపల్లి సంధ్య గోవర్ధన్, అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షులు సంపేట కాశయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు తడకమల్ల సంజీవ్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు యానాల సుధాకర్ రెడ్డి, పోతులూరి, భయ్యం లింగయ్య, జాజుల సామేలు, బడేమియా, సంజీవ, సోమయ్య, అమృతయ్య, కాసం వీరయ్య, రింగ్ శేఖర్, నాగరాజు గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల భవిష్యత్తుకు 'బాల భరోసా' వరం



## చిన్నారుల ఆరోగ్యానికి ముందస్తు గుర్తింపే కీలకం: జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత బ్యూరో:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రామవరంలోని మాతా,శిశు సంరక్షణ కేంద్రంలో జిల్లా స్థాయి 'బాల భరోసా' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడారు.చిన్నారుల ఆరోగ్య సంరక్షణ, వారి ఎదుగుదలలో తలెత్తే లోపాలను తొలిదశలోనే గుర్తించి నివారించేందుకు ప్రభుత్వం 99 రోజుల ప్రజా ప్రణాళికలో భాగంగా 'బాల భరోసా' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. గత వారం రోజులుగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖలు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులపై దృష్టి సారించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. పిల్లల్లో కనిపించే న్యూరో డెవలప్‌మెంట్ సమస్యలు, శారీరక ఎదుగుదల లోపాలు, మానసిక వికాసంలో ఆలస్యం వంటి అంశాలను ముందుగానే గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించవచ్చని తెలిపారు. "సకాలంలో జోక్యం చేసుకోవడం చాలా ముఖ్యం. సమస్యలను ముందుగానే గుర్తిస్తే తీవ్రత తగ్గించవచ్చు" అని కలెక్టర్ అన్నారు. ప్రతి చిన్నారి ఆరోగ్యాన్ని సమగ్రంగా పరిశీలించి అవసరమైన వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా మాట్లాడుతూ జిల్లాలోని 2061 అంగనవాడి కేంద్రాలలో నమోదైన సుమారు 60 వేల మంది చిన్నారులపై న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టమ్ ద్వారా 42 ప్రశ్నల ఆధారంగా డేటా సేకరణ చేపట్టినట్లు తెలిపారు. ఆర్బిఎస్కే బృందాల ద్వారా పిల్లల ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, జిల్లా స్థాయిలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. తల్లిదండ్రులు సూచించిన తేదీలలో పిల్లలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, అంగనవాడి సిబ్బంది సమన్వయంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చికిత్స అందించుకోవాలని సూచించారు. ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, సంతోషంగా, సురక్షితంగా ఎదగడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాతా,శిశు సంరక్షణ కేంద్రంలోని విభాగాలను పరిశీలించి, అందిస్తున్న సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకుని మెరుగుదలకు సూచనలు ఇచ్చారు. అలాగే 'బేటీ బచావో' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన "భేటీ జన్మోత్సవ్" లో నెలలోపు జన్మించిన ఆడపిల్లలకు ప్రత్యేక కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ప్రతాప్, డాక్టర్ వినోద్, నాగభూషణం, పీడియాట్రిషన్లు, ఆర్బిఎస్కే సిబ్బంది, నేషనల్ న్యూట్రిషన్ మిషన్ జిల్లా సమన్వయకర్త పి. సంపత్, సిడిపివోలు లక్ష్మీ ప్రసన్న, వెంకటరమణ, సూపర్వైజర్లు, అంగనవాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా కో ఆర్డినేటర్ చైతన్య




**అక్షిత న్యూస్ మునగాల :** మునగాల మండల కేంద్రంలోని నర్సింహాపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ కూలీలలకు మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో భాగంగా జిల్లా కో ఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ అందిస్తున్న సేవలను వివరించడం జరిగిందిఅదేవిధంగా మహిళా చట్టలపై అవగాహనా అవసరం అని పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల చట్టం పై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేసినట్లయితే పోక్సో చట్టం ద్వారా కేసు నమోదు చేస్తారని గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన భాద్యత అందరిపై ఉందని తెలియచేసారు గ్రామ బాల్య వివాహ నిర్మూలనపై సర్పంచ్ చే కమిటీ ఏర్పాటు చేయబడుతుందని కాబట్టి సర్పంచ్ బాల్య వివాహాలు లేని గ్రామంగా తీర్చిదిద్దాలని కోరడం జరిగిందిమహిళలు ఆర్థికంగా ఎదిగినపుడే దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటుంది అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రానించాలని అన్నారు. మరియు గర్భస్థ లింగ నిర్ధారణ చేసి ఆడపిల్లలను చంపడం నేరమని అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయి అన్నారు అక్రమ దత్తతలు కూడా ప్రోత్సహించవద్దు అని దత్తత కావలసిన వారు ప్రభుత్వం ద్వారా కారా వెబ్సైటు లో కానీ బాల రక్షణ సమితి వారి ఆధ్వర్యం లో తీసుకోవాలని సూచించారు అదేవిదంగా మహిళలకు గృహహింస మరియు వేధింపులకు గురి ఐతే సఖి కేంద్రాన్ని వెళ్ళవచ్చు అని అక్కడ ఐదు సర్వీసులతో మహిళలకు సహాయం అందిస్తారని చెప్పారు. తదుపరి గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ ఇలాంటి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని. ముఖ్యంగా మహిళలు . ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగాఎదగాలని ఏదైనా సమస్యలు ఇబ్బందులు. వివక్షకు గురైనప్పుడు. ధైర్యంగా. ఎదుర్కొవాలనిచట్ట ప్రకారంన్యాయ స్థానముల ద్వారా. న్యాయం పొందవచ్చని .. అలాగే. వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని .. అధికారులు తాత్సారం చేయకుండా . వారికి సత్వర న్యాయం చేసి. వారికి అండగా నిలవాలని. అలాగే మహిళలకు. పూర్తిస్థాయిలో రక్షణ కల్పించేలా. చర్యలు చేపట్టాలని. అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ. ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్. పంచాయితీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ వినోద్, భవ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ముతయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్ వద్ద 700 దేశీ దారు బాటిళ్ల స్వాధీనం.. ఇద్దరు అరెస్టు



**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి:** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం రవాణాపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. శుక్రవారం ఉదయం దాదానగర్ గ్రామంలోని పోచమ్మ గుడి సమీపంలో అనుమానాస్పదంగా కనిపించిన ఎం హెచ్ 34సిజి4729 నంబర్ గల టీవీఎస్ స్కూటీని ఆపి తనిఖీ చేసిన పోలీసులు, మూడు సంచుల్లో దాచిన 700 "రాకెట్ దేశీ దారు" బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 63 లీటర్ల మద్యం పట్టుబడగా, దాని మార్కెట్ విలువ రూ. 25,200/-గా అంచనా వేయబడింది.

**అరెస్టైన నిందితులు:**

రెడ్డి సాయి కుమార్ (28), అశోక్ కాలనీ, కాగజ్‌నగర్ ,
నీటూరి సురేష్ (22), సుభాష్ కాలనీ, కాగజ్‌నగర్

ప్రాథమిక విచారణలో, నిందితులు మహారాష్ట్రలో తక్కువ ధరకు మద్యం కొనుగోలు చేసి, కాగజ్‌నగర్ ప్రాంతంలో అధిక ధరకు విక్రయించాలనే ఉద్దేశంతో తరలిస్తున్నట్లు వెల్లడైంది.

కాగజ్‌నగర్ రూరల్ సిఐ కుమారస్వామి, సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆపరేషన్‌లో పి సి. పి. దుర్గా ప్రసాద్, డి. దీపక్ కూడా పాల్గొన్నారు.

**పోలీసుల హెచ్చరిక:**

అక్రమ మద్యం రవాణా లేదా విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 ద్వారా తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం





**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ నియోజకవర్గం కొండూరు గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా సర్పంచ్ కేతూరి ధర్మతేజ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కేతూరి ధర్మ తేజ మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్ లు మాట్లాడుతూ నాడు కార్మికులు 8 గంటల పని విధానం అమలు కోసం శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా తమ రక్తాన్ని చిందించి చేసిన వీరోచిత పోరాటాల ఫలితంగానే నేడు ప్రపంచవ్యాప్తంగా మేడే దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని పనికి తగ్గ వేతనం ఉండాలని,కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాలు బాసటగా నిలవాలని ఆకాంక్షించారు. గ్రామాన్ని ప్రతిరోజూ శుభ్రంగా ఉంచుతూ సేవలందిస్తున్న పంచాయతీ కార్మికుల కృషిని గుర్తిస్తూ,వారికి శాలువాలతో సన్మానం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వడ్డేమాన్ రాముడు వార్డు మెంబర్లు కావలి ఈశ్వరయ్య రెడ్డి నరేష్ నాయకులు మీనిగా శ్రీనివాసులు మినీగ సత్తి రెడ్డి సూగురి మండ్ల కురుమయ్య డీలర్ కురుమయ్య డిష్ భాస్కర్ గౌడ్ కరుణాకర్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక


# ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు మేలు

### జిల్లా కలెక్టర్ హరిత

**ఆసిఫాబాద్ అక్షిత బ్యూరో :** ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు తమ వ్యవ్వసాయ క్షేత్రాలను సారవంతం చేసుకోవచ్చుని కలెక్టర్ హరిత అన్నారు. శుక్రవారం జిల్లాలోని సిర్పూర్ టి మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం ద్వారా మంజురైన చేపల చెరువును (ఫిష్ పాండ్ ) కూలీలు చేపడ్తున్న పని ప్రదేశాన్ని జిల్లా గ్రామీనాభివృద్ది శాఖ అధికారి దత్తారావుతో కలిసి కలెక్టర్ హరిత సందర్శించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 10 గంటలలోపే పనులు ముగించుకోవాలని వేడిగాలుల దృష్ట్యా రక్షణ





చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాది హామీ పథకం ద్వారా రైతులు తమ వ్యవసాయ చేలను సారవంతంగా చేసుకోవచ్చన్నారు. రైతులు వ్యవసాయమే కాకుండా ప్రత్యామ్నాయ దిశగా ఆలోచించాలన్నారు. ఫిష్ పాండ్ ఏర్పాటులో చేపలు పెంచడం ద్వారా రైతులకు మరింత ఆర్దిక లబ్ది చేకూరుతుందన్నారు. రైతులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ఉపాది హామీ పథకం ద్వారా కులీలలో ఫిష్ పాండ్ పనులు చేసుకోవచ్చన్నారు. చేపల పెంపకమే కాకుండా నీటి మట్టాన్ని పెంచుకోవచ్చన్నారు. అధికారులు, కూలీల సంక్షేమ దృష్ట్యా పని ప్రదేశంలో నీడా, త్రాగు నీరు, వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో వుండేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా కూలీలకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమములో సిర్పూర్ టి, ఎం పి డి ఓ, స్థానిక సర్పంచ్ ఉపాది హామీ సిబ్బంది, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత, బాలల రక్షణపై అవగాహన కార్యక్రమాలు






**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి:** ప్రజా పాలన -- ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో షీ టీం మరియు ఏహెచ్‌టీయూ (యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్) బృందాలు ఈరోజు ఆసిఫాబాద్‌లోని బూరుగుడ ట్రైబల్ డిగ్రీ కాలేజ్ మరియు స్థానిక నాయకులతో కలిసి మే డే సందర్భంగా కార్మికులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి.

ఈ కార్యక్రమంలో మహిళల భద్రత, చిన్నారుల రక్షణ, లింగ సమానత్వం, సైబర్ నేరాల నివారణ, బాల్య వివాహాల నిర్మూలన, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, బాల కార్మిక వ్యవస్థ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లు, చట్టపరమైన రక్షణల గురించి వివరించారు. అసిఫాబాద్ షీ టీం ఇన్చార్జ్ ఎస్సై బిక్కులాల్, షీ టీం సభ్యులు స్వప్న, రజిని, వరలక్ష్మి, దినేష్ తదితరులు పాల్గొన్నారు. అధికారులు ప్రజలు ఇటువంటి అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని తమ భద్రతపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## డివైఎఫ్ఐ సిపిఎం ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం

### డివైఎఫ్ఐ మునగాల మండల అధ్యక్షుడు బచ్చలకూర సురేందర్



**అక్షిత న్యూస్ మునగాల:** నేలమరి గ్రామంలో ఇటీవల విడుదలైన పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ లలో ప్రభుత్వ పారశాల మరియు కళాశాలలో చదివి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నేలమర్రి డివైఎఫ్ఐ మరియు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది

ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మునగాల మండల అధ్యక్షులు బచ్చలకూర సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పారశాలలో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణమి సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించి వారి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరుని తీసుకురావాలని కోరారు

అదేవిధంగా ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ కన్వీనర్ బట్టుపల్లి ఉపేందర్ శాఖ కార్యదర్శులు కొంపల్లి కోటయ్య బట్టుపల్లి సుందరయ్య పిఎన్ఎం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చలకూర రాంబాబు మరియు బచ్చలకూర రామ్ చరణ్ బచ్చలకూర సికిందర్ షేక్ నబి సాహెబ్ పార్టీ శాఖ నాయకులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు

## రైస్ మిల్లులో మిషన్ ఆపరేటర్ మృతి

### బస్తాలను పైకి ఎత్తే యంత్రం కింద పడి మృతి

### మిల్లు యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే మృతి...

### మృతునికి న్యాయం చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు..



**వలిగొండ /అక్షిత న్యూస్:** రైస్ మిల్లులో పని చేస్తున్న ఉత్తర ప్రదేశ్ కు చెందిన కార్మికుడు లిఫ్టింగ్ మిషన్ (బస్తాలను పైకి ఎత్తే యంత్రం) కింద పడి మృతి చెందిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పులిగిల్ల గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తర ప్రదేశ్ కి చెందిన కృష్ణ అలియాస్ హన్సిలాల్ (30) పులిగిల్ల గ్రామంలో గత 15 రోజుల నుంచి హనుమాన్ బిన్నీ మోడ్రన్ మిల్లు లో ఆపరేటర్ గా పని చేస్తున్నాడు. గన్ని బ్యాగులను ఎత్తే హైడ్రాలిక్ మిషన్ కండిషన్ లేకపోవడంతో గురువారం యంత్రం పైకి ఎక్కి మరమ్మత్తులు చేస్తుండగా అకస్మాత్తుగా అతని మీద పడటంతో ఛాతి, భుజానికి గాయాలయ్యాయి.గమనించిన స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య ఒక పాప ఒక బాబు పిల్లలు ఉన్నారు.రైస్ మిల్లు యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే కృష్ణ మృతి చెందినట్లు ఫిర్యాదుదారుడు పేర్కొన్నాడు. ఫిర్యాదుదారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు వలిగొండ ఎస్సై యుగేందర్ గౌడ్ తెలిపారు.

## పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటు లోకి తేవడం అభినందనీయం

### నాణ్యమైన వైద్య సేవల తో అన్విత్ వైద్యశాల పేరు తెచ్చుకోవాలి.....

### అన్విత్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు.



**కోదాడ అక్షిత ప్రతినిధి:** పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటు లోకి తేవడం అభినందనీయం అని కోదాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో డాక్టర్ సుబ్బారావు హాస్పిటల్ లో నూతనంగా ఏర్పాటైన అన్విత్ హాస్పిటల్ను డాక్టర్ సుబ్బారావు తో కలిసి వారు ప్రారంభించి మాట్లాడారు. కోదాడ పట్టణంలో పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందిస్తూ మంచి పేరు సంపాదించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో అన్విత్ హాస్పిటల్ యాజమాన్యం జీర్ణవ్యవస్థ, కాలేయ వ్యాధుల నిపుణులు డాక్టర్ ఈదర పృథ్వి కుమార్, ప్రముఖ సీనియర్ వైద్యులు,ఏటుకూరి రామారావు, జనార్ధన్ ,సంజీవ్ హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ పృథ్వి కుమార్ రసజ్ఞ రెడ్డి, రోహిత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి ,డి ఎం హెచ్ ఓ వెంకటరమణ, మాజీ డిసిసిబి చైర్మన్ ముతవరపు పాండురంగారావు, మున్సిపల్ మాజీ చైర్మన్ సామినేని ప్రమీల నరేష్ ,సీనియర్ న్యాయవాది మేకల వెంకట్రావు ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, బొల్లు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.